

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
సోమవారం | 27 నవంబర్ 2023 | www.navatelangana.com

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం



- రైతుబంధు పదాన్ని పుట్టించిందే కేసీఆర్
- కాంగ్రెస్‌ది భూమాత కాదు.. భూ మేత
- రఘునందన్‌కు ఏక్‌అనా పైసా తెల్వదు
- అభ్యర్థి చరిత్ర, పార్టీ చరిత్ర తెలుసుకోవాలి
- ప్రభాకర్‌రెడ్డిని గెలిపించండి
- దుబ్బాక ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

నవ తెలంగాణ -దుబ్బాక/ దుబ్బాక రూరల్

రైతుబంధు పదాన్ని పుట్టించిందే కేసీఆర్. కాంగ్రెస్‌ది భూమాత కాదు.. భూ మేత. రఘునందన్‌కు ఏక్‌అనా పైసా తెల్వదు. అభ్యర్థి చరిత్ర, పార్టీ చరిత్ర తెలుసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఓటే ప్రజల ఆయుధం. ప్రభాకర్‌రెడ్డిని గెలిపించండి. దుబ్బాక అభివృద్ధి నేను చూసుకుంటా' అని సీఎం కేసీఆర్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ఆదివారం రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుతో కలిసి సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ 'నేను పుట్టి, చదువుకున్న దుబ్బాక గడ్డ గొప్పది. ఇక్కడే పదో తరగతి వరకు చదివాను. దుబ్బాక పాఠశాల పెట్టిన భిక్షతోనే నేను ఈస్థాయి(సీఎం)లో ఉన్నాను. దుబ్బాక అంటే నాకు అమితమైన ప్రేమ. ఈ ప్రాంతంతో నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. పదేళ్లు ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డి యోగ్యత ఉన్న వ్యక్తి... నాకు మంచి సన్నిహితుడు. దుబ్బాకను కాపాడే అవసరం ఉందనే కొత్త ప్రభాకర్ రెడ్డిని నిలబెట్టా. ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే నెలలోపే ఆర్డీఓ ఆఫీసు, రింగ్ రోడ్డు, కళాశాలను మంజూరు చేస్తా' అని అన్నారు. ఉప ఎన్నికల్లో నేను రాలే.. అందుకే ఓడిపోయాం.. నేను వచ్చుంటే రఘునందన్ పని వొడిషిపోవు.. నోటికి వచ్చిన వాగ్దానాలు ఇచ్చి 'ఏక్ అణా పని చేయలేదని ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై నిప్పులు చెరిగారు. 157 మెడికల్ కాలేజీల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఒక్కటీ మంజూరు చేయలేదన్నారు. జిల్లాకో నవోదయ పాఠశాల ఇవ్వాలని ఉత్తర్వులున్నా రాష్ట్రానికి ఒక్కటంటే ఒక్కటి కూడా ఇవ్వలేదని కేంద్రంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే మోరీల పారేసినట్టైతదని, అప్పుడు తెలంగాణ పరిస్థితి కైలాసం ఆటలో పెద్ద పాము మింగినట్లవుతదని విషదీకరించారు. రాహుల్‌కు ఎద్దు ఎవుసం తెల్వదని, కాంగ్రెస్‌ది భూమాత కాదది.. భూ మేత అని ఎద్దేవా చేశారు. 1969లో 400 మంది యువకుల్ని కాల్చి చంపింది కాంగ్రెస్ కాదా అని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే పుట్టింది టీఆర్ఎస్ అని, కన్నతల్లి లాంటి బీఆర్ఎస్‌ను ఆదరించాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి

మిగతా 2లో..

కార్మికుల పక్షాన..
పోరాడేది ఎర్రజెండానే

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్‌ను గెలిపించండి
- భారీ బైక్ ర్యాలీ ముగింపు సభలో చుక్క రాములు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కార్మికుల పక్షాన పోరాడేది ఒక్క ఎర్రజెండా మాత్రమేనని అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు కోరారు. ఆదివారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ నుంచి రామచంద్రాపురం, పటాన్‌చెరు మీదుగా సాగిన బైక్ ర్యాలీ రుద్రారంలో ముగిసింది. వేలాది మంది సీపీఐఎం కార్యకర్తలు, నాయకులు ఎర్రజెండాలు చేతబూని భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్మికుల కనీస వేతనాల కోసం పోరాడిన

మిగతా 2లో..

హోరెత్తించిన అగ్రనేతలు

- సుడిగాలి పర్యటనలు.. సంధించిన విమర్శనాస్త్రాలు
- 11 నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు
- కేటీఆర్, హరీశ్‌రావు రోడ్‌షోలు • కాంగ్రెస్ నేతలు రాహులు, ప్రియాంక, రేవంత్‌రెడ్డి
- మోడీ, అమిత్ షా, నడ్డా, యోగీ • బీఎస్పీ అధినేతలు మాయావతి, ఆర్ఎస్ ప్రవీణ్





నవతెలంగాణ -మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వివిధ పార్టీల అగ్రనేతలు ఎన్నికల ప్రచారాన్ని హెూరెత్తించారు. సుడిగాలి పర్యటనలు చేసి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేశారు. గెలిపిస్తే ఏం చేయబోతున్నామో చెప్పడమే కాకుండా ప్రత్యర్థి పార్టీలపై విమర్శనాస్త్రాలు సంధించా రు. పాత కొత్త హామీలు...అవినీతి, అసమర్ధ వంటి అంశాలు ప్రచారంలో చర్చకు పెట్టారు. పార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిపెస్టోను వివరించడంతో పాటు ఇతర పార్టీల మ్యానిపెస్టోల లోపాల్ని ఎత్తిచూపేందుకు ప్రయత్నిం చారు. ఎన్నికలతఅధినేతలు ఎన్నికల ప్రచారాన్ని హెూరెత్తించారు. సంగారె డ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని 11 అంసెబ్లీ నియోజకవార్గల్లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ అగ్రనేతలు ఎన్నికల ప్రచారం చేశారు. పటాన్‌చె రులో పోటీ చేస్తున్న సీపీఐఎం అభ్యర్థి ప్రచారంలో ఆ పార్టీ జాతీయ నాయకులు పాల్గొన్నారు.

11 చోట్ల కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు

మూడో సారి గెలిచి తీరాలనే పట్టుదలతో కేసీఆర్ అన్ని నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.



మూడు జిల్లాల్లోని 11 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రజా ఆశీర్వాద సభల పేరిట భారీ బహిరంగ సభలు జరిపారు. సెంటిమెంట్‌గా కలిసొచ్చిన హుస్నాబాద్ నుంచే కేసీఆర్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. వేలాది మందితో నిర్వహించిన సభలో సతీష్‌ను గెలిపంచాలని కోరారు. సిద్దిపేటలో హరీశ్‌రావు గెలుపు కోసం జరిపిన సభకు కేసీఆర్ హాజరయ్యారు. మెదక్‌లో పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్‌లో సునీతాలక్ష్మారెడ్డి, నారాయణఖేడ్‌లో మహారెడ్డి భూపాల్‌రెడ్డి, పటాన్‌చెరులో గూడెం మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్‌లో మాణిక్యరావు, దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం నిర్వహించిన

మిగతా 2లో..

ప్రజా గొంతుకలను..
అసెంబ్లీకి పంపించండి

- మతతత్వ బీజేపీ, ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ బీఆర్ఎస్‌లను తరిమికొట్టాలి
- సీపీఎం జనగామ అభ్యర్థి మోకు కనకారెడ్డి • బైరాన్‌పల్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులు
- మద్దూరు దూల్మిట్ట మండలాల్లో సీపీఎం ఇంటింటి ప్రచారం




నవతెలంగాణ-మద్దూరు

ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఎం ప్రజా గొంతుకలను అసెంబ్లీకి పంపిస్తే... సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తారని జనగామ సీపీఎం ఎమ్మెల్యే అ భ్యర్థి మోకు కనకారెడ్డి అన్నారు. మద్దూరు దూల్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లి, రేబర్తి, లద్నూరు గ్రామాలలో ఆదివారం సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మ ల్లారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని, లౌకిక తత్వాన్ని ధ్వంసం చేస్తూ కులాల మతాల పేరుతో ప్రజలపై దాడి చేస్తున్న మతోన్మాద శక్తులను ఓడించాల న్నారు. కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తూ పేదలపై భారాలు వేస్తున్న బీజేపీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశం

మిగతా 2లో..

నవతెలంగాణ

నియమావళిని ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేయండి

నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలలో మద్యం, ఇతరాలతో ఓటర్లను ప్రభావితం చేయకుండా... ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న కృషిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. సీవిజిల్ యాప్‌ను సెల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని, మద్యం, మాదక ద్రవ్యాలు, నగదు పంపిణీ, ప్రజల ఆస్తులను పాడు చేయడం, ప్రలోభ పెట్టే వస్తువుల పంపిణీ, ఓటర్లను బెదిరించడం తదితర ఎన్నికల నిబంధన ఉల్లంఘనలను రికార్డు చేసి సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో ఎన్నికల అధికారులు స్పందించి యాక్షన్ తీసుకుంటారని ప్రకటించారు.

కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

మద్యం, డబ్బు, ఇతరాలు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభాలతో మభ్య పెట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో ఎలక్షన్ స్పెషల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ బాలకిషన్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్, రిటర్నింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వేర్స్, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్, ఎక్సైజ్ అధికారులతో ఆదివారం సమీక్షించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి మద్యం అక్రమంగా ఈ జిల్లాలోకి ప్రవేశించకుండా చూడాలన్నారు. బెల్ట్ షాపులను ముందస్తుగా సీజ్ చేసినందున మద్యం షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకు వెంకదేశ్ బాబు, వివేక్ కుమార్ సిన్హా పాల్గొన్నారు.

కేసీఆర్‌కే నీళ్లు, నియమకాలు, నిధులు

నవతెలంగాణ- చేగుంట

తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా నీళ్ల నిధులు నియామకాలు నినాదంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఈ రోజు ఆ నీళ్ల నియమకాలు నిధులు కేసీఆర్ కుటుంబానికి వర్తించాయని తెలంగాణ రాష్ట్ర రైతు రక్షణ సమితి అధ్యక్షుడు పాతాళ శ్రీహరి రావు అన్నారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారు. సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు కొంన్యల బాలకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, నాయకులు శ్రీకాంత్, కూర్మ లక్ష్మి పాల్గొన్నారు.

నేడు సిద్దప్ప ఆశ్రమంలో గురుపూజోత్సవం

నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామ సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు సిద్ధప్ప నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ వేమనగా ప్రసిద్ధిగాంచిన సిద్ధప్ప విగ్రహం వద్ద సోమవారం ఘనంగా గురుపూజోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. పౌర్ణమి వేడుకలకు ఆశ్రమాన్ని సిద్ధం చేసినట్లు బాధ్యులు అనంతవరం వీరేశలింగం, మాణిక్యలింగంలు తెలిపారు.

సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-తొగుట

దుబ్బాక ప్రగతి నివేదిక సబకు భారీగా తరలి వెళ్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్య క్షుడు సిలివేరి మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేసీఆర్ సభకు వెళ్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి విజయ కేతనం ఎగురవేస్తారని చెప్పారు.

న్యాయవాదుల సంక్షేమ వేల్ఫేర్ బోర్డు

నవ తెలంగాణ- గజ్వేల్

రాష్ట్రంలో రూ.100 కోట్లతో న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు మద్దతుగా ఆదివారం బీఆర్ఎస్ లీగల్ సెల్ కార్యదర్శి కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ నేతలు, న్యాయవాదులు గోవర్ధన్ రెడ్డి, రాజేశ్వర్ రావు, ఉపేందర్, అనిల్, అరవిందరావు, రామన్న, అశోక్‌రెడ్డి, పార్థసారథి, బొగ్గుల సురేష్ తదితరులు ఇంటింటి ప్రచారం చేశారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ మర్కుక్: మర్కుక్ మండటం పాతూర్ గ్రామానికి చెందిన పులి పెంటమ్మ శని వారం మధ్యాహ్నం 2 గంటలకు మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి ఆదివారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్, మర్క్యాక్ మండల్ బిఆర్ఎస్ బి సి సెల్ ఉపాధ్యక్షుడు ఉప్పరి కృష్ణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు, గుర్రాల శ్రీను,వార్డు సభ్యులు భాస్కర్, చెంద్రయ్య, మత్స్యకార సంఘం అధ్యక్షుడు ఉప్పరి కనకయ్య ఉపాధ్యక్షుడు పిట్ల రమేష్, నాయకులు కనకయ్య కైలాసం, మల్లేశం, శ్రీను బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు కైలాసం, నాగరాజు, బలరాం, కుమార్ తదితరులు ఉన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాల స్వామి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఈ నెల 30న నిర్వహించనున్న శాసనసభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని, లౌకిక పార్టీలను బలపరచాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి పిలుపునిచ్చారు. సిద్దిపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజల మధ్య విభజన చిచ్చు పెట్టి నిత్యం అభద్రతాభావంలోకి నెట్టి ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే బ్యాంకింగ్ పోర్టులు ఎయిర్ ఇండియా, ఖనిజ నిక్షేపాలు, గనులను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు, అంబానీ ఆదానీలకు కట్టబెడుతోందన్నారు. రాజ్యాంగం



కల్పించిన ప్రాథమిక హక్కులు హరిస్తోందన్నారు. జూటామాటలు మాట్లాడుతూ ప్రజలను మరోసారి మభ్యపెట్టాలని చూస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ సంస్థలైన సీబీఐ, ఈడీ, సుప్రీంకోర్టు, పార్లమెంటును తమ గుప్పిట్లోకి తెచ్చుకోని దుర్వినియోగం చేస్తోందన్నారు. బలవంతంగా చట్టాలు మార్పులు చేస్తున్నారని తెలిపారు. కార్మిక చట్టాలను రద్దు చేయడం, రైతులకు వ్యతిరేకంగా మూడు చట్టాలు రూపొందించడం, ప్రజలపై భారం మోపే విధంగా విద్యుత్ సవరణ చట్టం, పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపుతోందన్నారు. దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, మతం ఆచార వ్యవహారాలపై, తినే తిండి, వేసుకునే బట్టలపై ఆంక్షలు విధించి దాడులు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవి కుమార్, మామిడాల కనకయ్య, నాయకులు జాలిగపు శిరీష, యాదగిరి, రెడ్డబోయిన అరవింద్, కొండం సంజు కుమార్, చెప్యాల బాలమణి, చింతల వెంకటయ్య, నగేష్, కృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వ్యవసాయ స్థిరీకరణ కోసమే ప్రాజెక్టులు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఏడాది పాటు సకల జనుల సమ్మె చేస్తున్న బీఆర్ఎస్‌కు దేశంలోని 33 పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటేస్తే గోషపడతామన్నారు. రైతులు బాగుంటెనే పల్లెలు బాగుపడి రాష్ట్రం సుఖశాంతులతో ఉంటుందన్నారు. ఒకప్పుడు దుబ్బాక ప్రాంతంలో 600 ఫీట్ల బోరు వేసినా నీరు పడేది కావని నీళ్ల, కరెంటు కోసం అరిగోసపడ్డ ప్రాంతమిదని గుర్తు చేశారు. ఈ గోసలు తప్పాలని వ్యవసాయాన్ని స్థిరీకరించాలన్న సంకల్పంతోనే ప్రాజెక్టులు కట్టుకోవడం జరిగిందన్నారు. నాటితో పోలిస్తే దుబ్బాక ప్రాంతం నేడు ఎటు చూసినా పచ్చని పంట పొలాలతో పండగ వాతావరణం కనిపిస్తుందన్నారు. మల్లన్నసాగర్ ద్వారా దుబ్బాకలో 1 లక్షా 75 వేల ఎకరాలకు నీళ్ల అందిస్తున్నామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 7500 కొనుగోలు కేంద్రాల ధాన్యం సేకరిస్తున్నామన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా శర్మ,ఎమ్మెల్సీలు రఘోత్తంరెడ్డి,యాదవ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూమిరెడ్డి,వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణబాలకిషన్ గౌడ్,ఎంపీపీ కొత్త పుష్పలతకిషన్ రెడ్డి,జడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,వైస్ ఎంపీపీ అస్క రవి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి,మనోహర్ రావు,మోహన్ రెడ్డి,సోలిపేట సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా గొంతుకలను.. అసెంబ్లీకి పంపించండి

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత పేదరికంలో కూరుకుపోవడానికి, అనేక కుంభకోణాలు చేసి దేశాన్ని దివాలతీయించిన కాంగ్రెస్‌కు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిందని, ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకుండా ప్రజల్ని మాయమాటలు చెప్పి మోసం చేయడం తప్ప రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ సమస్య పెరిగిపోయి యువత భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. పేదలకు ఇచ్చిన హామీలు ఇంటికో ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, కేజీ నుంచి పీజీ ఉచిత విద్య, దళితులకు మూడు ఎకరాల భూమి, ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తానని అనేక ప్రగల్బాలు పలికిన టీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది తప్ప ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ టీఆర్ఎస్ అనునిత్యం ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం, కష్టజీవుల హక్కుల కోసం, అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సిపిఎం మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, నాయకులు టి.రవి, పి.శ్రీకాంత్, సుంకోజు ప్రశాంత్, కొందూరి ఏళ్లస్వామి, ఎండి అఫ్సర్, కొమ్ము భాస్కర్, బస్సమైన రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

హోరెత్తించిన అగ్ర నేతలు

(మొదటి పేజీ తరువాయి)

సభల్లో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. సోమవారం సంగారెడ్డి, అందోల్ నియోజకవర్గాల్లో జరిపే సభలకు హాజరుకానున్నారు. చివరిగా తాను పోటీ చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో జరిపే సభకు హాజరుకానున్నారు. ఆ పార్టీ తరపున మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు కూడా అనేక నియోజకవర్గాల్లో రోడ్‌షో సభలకు హాజరై ప్రసంగాలు చేశారు. ముగ్గురు నేతలు కూడా కాంగ్రెస్ వైఫల్యాలు, బీజేపీ మతోన్మాదం గురించి విమర్శలు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి చెప్పి ఓట్లడిగారు. మోడీ, రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వంటి నాయకుల్ని సైతం విమర్శించారు. సభలు, రోడ్‌షోలు బీఆర్ఎస్‌లో జోష్‌ను పెంచాయి.

ప్రచారంలో కాంగ్రెస్ అగ్ర నేతలు

కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కోసం ఆ పార్టీ అగ్రనేతలు ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సంగారెడ్డి, మెదక్‌లో జరిపిన విజ యభేరి సభల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత హుస్నాబాద్‌లో ప్రియాంక గాంధీ, సంగారెడ్డి, అందోల్‌లో రాహుల్ గాంధీ ప్రచారం చేశారు. టీపీసీసీ నేత రేవంత్‌రెడ్డి సైతం గజ్వేల్, నారాయణఖేడ్, పటాన్‌చెరు, దుబ్బాక, నర్సాపూర్ నియోజకవర్గాల్లో విజయభేరి సభలకు హాజరయ్యారు. బీఆర్ఎస్ వైఫల్యాలు, కేసీఆర్ కుటుంబ అవినీతి, అక్రమాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీపై కూడా రాహులు, ప్రియాంక ఘాటైన విమర్శలు చేశారు. అగ్రనేతలు ప్రచారానికి రావడంతో అభ్యర్థులకు గెలుపు పట్ల భరోసా వచ్చిందంటున్నారు. కాంగ్రెస్ శ్రేణుల్లోనూ ఉత్సాహం నింపారు.

మోడీ, అమిత్‌షా, నడ్డా, యోగి సభలు

బీజేపీ సైతం బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు పోటీగా సభలు నిర్వహిస్తుంది. గజ్వేల్‌లో ఈటెల రాజేందర్ గెలుపు కోసం ప్రధాన మంత్రి మోడీ వచ్చి ప్రచారం చేశారు. తూప్రాన్‌లో జరిగిన సభకు హాజరయ్యారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నడ్డా సైతం సంగారెడ్డి ప్రచార సభలో పాల్గొన్నారు. అమిత్ షా పటాన్‌చెరు సభకు హాజరయ్యారు. దుబ్బాక, నర్సాపూర్‌లోనూ జాతీయ నాయకులు ప్రచారం చేయనున్నారు. కాళేశ్వరం అవినీతి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపారు. అభ్యర్థుల్లో జోష్ నింపేందుకు ముఖ్య నేతలు ప్రయత్నించారు.

బీఎస్పీ ప్రచారానికి మాయావతి

పటాన్‌చెరు బీఎస్పీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి రానున్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సైతం పలు చోట్ల ప్రచారం చేస్తున్నారు. చాలా చోట్ల బలమైన అభ్యర్థులు లేకపోవడంతో సభలు జరపట్లేదు.

పటాన్‌చెరులో సీపీఐఎం నేతల ప్రచారం

పటాన్‌చెరులో పోటీ చేస్తున్న సీపీఐఎం అభ్యర్థి జె.మల్లిఖార్జున్ గెలుపు కోసం ఆ పార్టీ జాతీయ నేతలు కూడా ప్రచారం చేస్తున్నారు. కార్మిక వాడగా ఉన్న పటాన్‌చెరులో సీపీఐఎం జాతీయ నాయకులు సాయిబాబు, పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘువులు పలుమార్లు సభల్లో పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ సీపీఐఎం ఒక్కటేనన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులందరూ యాజమాన్యాల ప్రయోజనాల కోసం పని చేస్తారు తప్ప కార్మికుల వేతనాలు, సమస్యల గురించి పట్టించుకోరన్నారు. సెటిల్‌మెంట్లు, రియల్ దందాలు చేసి దండుకున్న డబ్బులతో ఓట్లను కొనుగోలు చేయాలని చూస్తున్న పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. నీతి, ఉజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఐఎం అభ్యర్థిని గెలిపించుకుంటే పటాన్‌చెరు ఉయోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందేందుకు అవకాశముందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వాళ్లెవ్వరూ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడిన పాపాన పోలేదన్నారు. సీపీఐఎంను గెలిపిస్తే చట్ట సభలో ప్రజల గొంతుకై నినదించడంతో పాటు కనీస వేతనాలు, ఇళ్లు ఇళ్ల స్థలాల సమస్యను సాధించుకునే అవకాశముందన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరులో రీన్న వెయ్యికి పైగా కంపెనీల్లో లక్షలాది మంది కార్మికఉలు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. సీపీఐఎం పోరాడిన ఫలితంగానే కొన్ని కంపెనీల్లో కార్మికులకు కనీస వేతనాలు అందుతున్నాయని, పర్మినెంట్ చేస్తున్నారన్నారు. అనేక రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలివ్వట్లేదన్నారు. కనీస సదుపాయాలకు కూడా నోచుకోవడం లేదన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం కొంత పారిశ్రామిక ప్రాంతం కాగా ఇంకొంత వ్యవసాయాధారమైన ప్రాంతంగా ఉందన్నారు. రైతులు, కూలీలు, పేదలు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు, యువకులు ఇలా అన్ని వర్గాల ప్రజల గురించి పోరాటాలు చేసే ఎర్రజెండాకు ఓటు వేయాలని కోరారు. సీపీఐఎం అభ్యర్థి మల్లికార్జున్ కార్మికుడిగా పని చేశారని, అనేక కార్మికోద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ఆయన్ను గెలిపించుకోవడం ద్వారా నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసేందుకు అవకాశముంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలెదుర్కొంటున్న కాలుష్యం, రోడ్లు, ఇళ్లు, ఇళ్లస్థలాలు సమస్యలపై ఇప్పటికే సీపీఐఎం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని సమస్యల్ని పరిష్కరించే వరకు ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం అభ్యర్థి జె.మల్లిఖార్జున్, జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, బీరం మల్లేశం, అతిమేల మాణిక్, జి.సాయిలు, నాయిఉ నర్సింహ్మారెడ్డి, రామచంద్రం, జిల్లా నాయకఉలు నాగేశ్వర్‌రావు, ప్రవీణ్, యాదగిరి, విద్యా సాగర్, మహిపాల్, పాండురంగారెడ్డి, వాజీద్, అశోక్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత లాంటిది భారత రాజ్యాంగం





• ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్

నవతెలంగాణ-మెదక్

భారత రాజ్యాంగం భగవద్గీతలాంటిదని ప్రతి ఒక్కరు చదివి రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడు సమాజంలో జీవించడానికి సమాన హక్కులు, భాద్యతలు కల్పించిందని, నేడు వ్యవస్థ కూడా రాజ్యాంగానికి లోబడి నడుస్తున్నదన్నారు. ప్రతి సమస్యకు జవాబు దొరుకుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని చదివి ఆకళింపు చేసుకోవాలని కోరారు. బలమైన దేశంగా ఉండడానికి కారణం మన రాజ్యాంగమేనని, రాజ్యాంగం దేశానికి రక్షణ కవచంలా పనిచేస్తుందన్నారు. భారత దేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలతో స్వేచ్చను అంతస్తు (హెూదా) లోను, అవకాశములోను సమానత్వంను, చేకూర్చుటకు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యమత్యను, అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందదించుటకు సత్యనిస్థా పూర్వకంగా తీర్మానించుకోని మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగాన్ని 1949, నవంబర్ 26న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకొన్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేముగా సమర్పించుకుంటున్నామని ఇందుకు కట్టుబడి ఉంటామని సత్యనిష్ట పూర్వకంగా ప్రమాణం చేస్తున్నామని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈనెల 30న జరిగే రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డిఆర్ఓ పద్మశ్రీ, కలెక్టరేట్ కార్యాలయ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

జోరుగా వడ్ల కొనుగోలు





• రైతు ఖాతాల్లో డబ్బులు

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు జోరుగా సాగుతుంది. రైతులు పండించిన వరి కొనుగోలుకుగాను ఐకేపీ, పిఎసిఎస్, ఎఫ్పీసీల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసారు. వానా కాలం పంట దిగుబడి అధికంగా ఉన్నా రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపట్టారు. వడ్లు కాంటా వేయడం, వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు పంపడం, ఆన్లైన్ చేయడం, వెంటనే ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా తగు ఎర్పాట్లు చేశారు. గత 3-4 రోజుల నుంచి మబ్బులు కమ్ముకుని ఉండడంతో కొనుగోళ్ల మందగించినా ఆదివారం మళ్ళీ వడ్లను కంటా వేయడం మొదలు పెట్టారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం ఐకేపీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 126 రైతులకు చెందిన 15457 సంచులను కొనుగోలు చేశారు. 114 మంది రైతుల కొనుగోలు వివరాలు ఆన్లైన్లో నమోదు చేయగా, వందకు పైగా రైతుల ఖాతాలలో డబ్బులు జమయ్యాయి. జమైన డబ్బులు కోటి పైనే అని నిర్వాహకుడు లక్ష్మణ్ తెలిపారు. 12 రైతులకు చెందిన 480 సంచుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉందని, సంచులు మిల్లులో ఖాళీ అయిన వెంటనే ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. నమోదైన 4-5 రోజులలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఫార్మర్స్ పర్చేసింగ్ కంపెనీ (ఎఫ్పీసీ)లో ఇప్పటి వరకు 234 రైతులకు చెందిన 21605 సంచుల కొనుగోలు జరిగిందన్నారు. 192 రైతుల ఆన్లైన్ నమోదు, ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. 22 మంది రైతులకు డబ్బులు జమ అవ్వాల్సి ఉందని, 20 మంది రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉందని నిర్వాహకుడు హరీష్ వివరించారు. దాదాపు 10 లారీల వడ్లు కొనుగోలు జరగవచ్చన్నారు. ప్రైమరీ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ సొసైటీ (పిఎసిఎస్)లో 179 మంది రైతులకు చెందిన 20583 సంచులను కొనుగోలు చేయగా, 155 రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేశామని, 24 మంది రైతుల వివరాలు నమోదు చేయాల్సి ఉందని స్వామి తెలిపారు. మరో 10-12 లారీల వడ్లు కొనుగోలు జరగవచ్చన్నారు.

అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌గా బూరుగడ్డ విద్యార్థి

నవతెలంగాణ- కౌడిపల్లి





గోవాలో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన శ్రీ వర్ధన్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. శనివారం రాత్రి గోవాలో ఆరు దేశాలకు జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో గ్రామీణ పేద కుటుంబానికి చెందిన ఐదవ తరగతి విద్యార్థి శ్రీ వర్ధన్ రెండవ స్థానం దక్కించుకున్నాడు. ఆదివారం విద్యార్థి తండ్రి అశోక్ విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ కరాటే మేజర్ డాక్టర్ కత్తిరావన్ చేతుల మీదుగా అవార్డు దక్కించుకున్నాడు. శ్రీ వర్ధన్ హైదరాబాదులోని జగదీశ్వర్ స్కూల్లో 5వ తరగతి చదువుతున్నాడు.గత సంవత్సరం విద్యార్థి హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విజయం సాధించి జాతీయస్థాయికి ఎంపికై శనివారం జరిగిన ఆరు దేశాలకు సంబంధించిన కరాటే ఛాంపియన్స్ లో ద్వితీయ స్థానం దక్కించుకోవడంపై పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి విజయమే లక్ష్యం

మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ -వెల్దుర్తి



నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి విజయమే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలో మంగళపర్తి, మానేపల్లి, మహమ్మద్ నగర్ తండా, అందుగులపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థిని ఆవుల రాజిరెడ్డిని గెలిపించడానికి ఇంటింటా ప్రచారాన్ని మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ నాయకులు చేసిన అభివృద్ధి పనులే చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. సబ్బండ వర్గాలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. బడుగు బలహీన వర్గాలను ఆదుకొని అక్కున చేర్చుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఘనత ఇందిరా, రాజీవ్ గాంధీ లదేనన్నారు. పంచవర్ష ప్రణాళికలు 20 ఆదేశ సూత్రాలను కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని మరోసారి గుర్తు చేశారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించిందన్నారు 100% సబ్సిడీలతో నీటి వసతుల కోసం బోరు బావులను తవ్వించిందన్నారు. చదువుకున్న యువతీ, యువకులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఇప్పటికైనా అన్ని వర్గాలను అక్కున చేర్చుకోవడానికి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టి మొట్టమొదటగా అమలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. అందుకు నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలంటే ఆవుల రాజిరెడ్డికి ఓటు వేసి మీరు కూడా అక్కున చేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, తలారి మల్లేష్, హనుమేష్, పోతిరెడ్డి ఉన్నారు.

కేటీఆర్ రోడ్ షోకు భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-కౌడిపల్లి

కేటీఆర్ రోడ్ షోకు భారీగా బైకులతో బీఆర్ఎస్ శ్రేణులు నర్సాపూర్ పట్టణానికి తరలి వెళ్లారు. ఆదివారం నర్సాపూర్ నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ రోడ్ షోకు మండలం లోని గ్రామ గ్రామాన బైకు ర్యాలీలుగా బయలుదేరి నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డికి మద్దతు పలికారు. భుజరంపేట్ ఎంపీటీసీ పరిధిలో దాదాపు 100 బైకులతో 200 మంది కార్యకర్తలు బయలుదేరారని సర్పంచ్ వనజ శ్యాంసుందర్, ఎంపిటిసి నాయి కోటి సత్తయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాయికోటి లింగం, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, జగన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, మల్లేశం, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు భారీగా తరలిన జనం



నవతెలంగాణ-నార్సింగి

దుబ్బాకలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు మండలం నుంచి ప్రజలు భారీ ఎత్తున బయలుదేరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఎంపిపి సబిత రవీందర్, జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షుడు ఫరీద్, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు జమీర్, ప్లంబర్ యూనియన్ అధ్యక్షుడు ఎండీ జాకీర్‌ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరిలి వెళ్లారు.

కోట్ల రూపాయలతో అభివృద్ధి



నవ తెలంగాణ-నిజాంపేట

మండలానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశారని కె వెంకటాపూర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దయాకర్ అన్నారు. చల్మడ నుంచి నంద గోకుల్, నస్కల్, ,రాంపూర్, నిజాంపేట గ్రామాల మీదుగా బీటీ రోడ్డు కోసం దాదాపు రూ.13 కోట్లు మంజూరు చేయించారన్నారు. డంపింగ్ యార్డుకు రూ.2.50 లక్షలు,, స్మశాన వాటికలకు రూ.12.60 లక్షలు, రైతు వేదికలకు రూ.24 లక్షల చొప్పున మండలంలో మూడు రైతు వేదికలను నిర్మించారన్నారు. సిసి రోడ్లకు రూ.6 కోట్లు, కుల సంఘాలకు రూ.5 లక్షల చొప్పున మంజూరు చేశారన్నారు. అనేక అభివృద్ధి పనులు చేసినా, ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.

అభివృద్ధికి ఓటెయ్యాలి

ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని సంక్షేమాన్ని చూసి ఓటేయాలని మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్ కోరారు. తిరిగి మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలంటూ ఆదివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముస్తఫా, నాగరాజు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మంత్రికి ఆర్యవైశ్యుల మద్దతు



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని 41వ వార్డులోని భారత్ నగర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి, మంత్రి హరీశ్‌రావుకు తాము మద్దతుగా ఉంటామని ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాయన్న గారి సుందర్, వైశ్య సంఘం అధ్యక్షులు రాజేశం, కార్యదర్శి మధు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



నవ తెలంగాణ -దుబ్బాక

దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నస్కంటి నరేందర్‌గౌడ్ ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. దుబ్బాకలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని తెలిపారు. దుబ్బాకలోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. బాస మధు ఉన్నారు

దుబ్బాకలో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



నవ తెలంగాణ - దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 34, 35 బూతుల పరిధిలో కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీల మేనిఫెస్టోను, దివంగత మంత్రి ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు బాలరాజు పలువురున్నారు.

చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా బైక్ ర్యాలీ



నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీ గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడికి మద్దతుగా మండలంలోని కాన్గల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తారన్నారు.

బోనమెత్తిన ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మండలంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆదివారం గజగట్ల పల్లి, ఎస్ కొండాపూర్, శంకరంపేట గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో డప్పు సప్పులతో పోతరాజు విన్యాసాలతో మహిళలు బోనాలు తీశారు. ప్రచార కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మెదక్ మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఏకే గంగాధర్ రావు, జడ్పిటిసి పట్లోరి మాధవి రాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎవరో ఇస్తే తెలంగాణ రాలె

కొట్లాడి సాధించుకున్నాం

మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ రాష్ట్రం ఎవరో ఇస్తే వచ్చింది కాదని, కొట్లాడి సాధించుకున్నామని మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత అన్నారు. ఉత్తర భారత దేశ నాయకులు తమ ఆధిపత్యం కోసమే పచ్చని తెలంగాణలో చిచ్చు రేపుతున్నారన్నారు. సిద్దిపేట పేరును దేశవ్యాప్తం చేసిన హరీశ్‌రావు పేరును ప్రపంచవ్యాప్తం చేయాలని సిద్దిపేట ప్రజలను కోరారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఆదివారం మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన శ్రీనితరావుకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోలలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, కౌన్సిలర్లతో కలిసి ఆమె మాట్లాడారు, మన బాపు కెసిఆర్ మళ్లీ రావాలని, సీఎంగా ఉండాలని, అందుకు మీరందరూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. హరీశ్‌రావు ఎక్కడికి వెళ్లినా ఏది చూసినా దాన్ని సిద్దిపేట ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాడని తెలిపారు. తాము ఫ్యామిలీతో ఫారెన్ వెళ్లినప్పుడు చూసిన డైనోసార్ పార్క్‌ను సిద్దిపేటలో ఏర్పాటు చేయడమే దానికి నిదర్శనమన్నారు. ప్రతి ఇంట్లో ఒక కుటుంబ సభ్యునిలా ఉండే హరీశ్‌రావును ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలన్నారు. 20 సంవత్సరాల కింద సిద్దిపేటకు ఇప్పటి సిద్దిపేటకు తేడా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ మార్పుకు మంత్రి హరీశ్‌రావే ముఖ్య కారణమని ప్రజలందరికీ తెలుసన్నారు. ఎన్నికల్లో 1.51 లక్షల మెజార్టీ అందించి మీ బిడ్డ అయిన హరీశ్‌రావు ప్రతిష్టను మరింత పెంచాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు కవిత సంపత్ రెడ్డి, బ్రహ్మం, గుడాల సంధ్య శ్రీకాంత్ గౌడ్, భూంపల్లి శ్రీలత శ్రీహరి, సాకి బాల్ లక్ష్మి ఆనంద్, నాయకులు మణిదీప్ రెడ్డి, కనకరాజు పలువురు పాల్గొన్నారు.



18వ వార్డులో హరీశ్‌రావుకు మద్దతుగా భారీ ర్యాలీ

సిద్దిపేట అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా 18వ వార్డులో ఆ పార్టీ నాయకులు అడ్డగట్ల శేఖర్, అంజిలా ఆధ్వర్యంలో మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మోడల్ ఈవీఎంలను పట్టుకుని రెండో నెంబర్‌పై ఉన్న మీటను నొక్కాలంటూ ఇంటింటా ప్రచారం చేస్తూ, ఓటర్లను చైతన్యం చేస్తూ, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధి హరీశ్‌రావుతోనే జరిగిందని, రాష్ట్రంలో ఎక్కడికెళ్లిన సిద్దిపేట అంటే తెలియనివారు ఉండరన్నారు. గతంలో హరీశ్‌రావుకు లక్షకుపైగా మెజార్టీ వచ్చిందని, ఈసారి లక్ష యాభై వేల మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కారు గుర్తుకే ఓటు వేసి మన ఐక్యత చాటుదామన్నారు. 18వ వార్డు అభివృద్ధికి మంత్రి ఎన్నో నిధులను కేటాయించారని, అడగగానే ఇక్కడున్న సమస్యలను ప్రతి ఒక్కటి తీర్చారని అన్నారు. మన సమస్యలను తీర్చిన నాయకుడికి మనం అండగా ఉండాలన్నారు. ఇప్పుడు మనం వేసే ఒక ఓటు ఐదు సంవత్సరాలకు మన భరోసాగా ఉంటుందన్నారు. వారం రోజులుగా యువకులతో, మహిళలతో వార్డులో ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈసారి ప్రతిపక్షల వారికి కూడా డిపాజిట్లు రావని అన్నారు. కార్యక్రమంలో వార్డు బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- ఇష్టపడి జనగామ నియోజకవర్గానికి వచ్చా
- తెలంగాణ ఉద్యమంలో జైల్‌కు పోయి వచ్చినవాడిని
- రిస్క్ వద్దు.. కారుకు గుద్దు
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

'ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా. ఇష్టపడి జనగామ నియోజకవర్గానికి వచ్చాను. తెలంగాణ ఉద్యమంలో జైల్‌కు పోయి వచ్చినవాడిని. రిస్క్ వద్దు.. కారుకు గుద్దు' అని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ దొంగరాత్రి కరెంట్ వస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే 5 సంవత్సరాలు పాలేరుగా పని చేస్తానన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్దూరు దూల్మిట్ట చేర్యాల మండలాల్లోని నర్సయ్యపల్లి, లింగాపూర్, దూల్మిట్ట, తోర్నాల, జాలపల్లి, అర్జునపట్ల, కమలాయపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 46 లక్షల పింఛనులు ఇస్తున్నామని తెలిపారు గెలిచిన నెల రోజుల్లోనే పెండింగ్‌లో ఉన్న పింఛన్లను ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల వారికి ప్రభుత్వ పథకాలను కేసీఆర్ ఇచ్చారని తెలిపారు. తాను గెలిచిన 6 నెలల్లో మద్దూరు దూల్మిట్ట మండలాలలో ఇల్లు లేదని ఎవరూ అనవద్దనే విధంగా చేస్తానని తెలిపారు. ఎస్సీలకు దళిత బంధు, గృహలక్ష్మి అందరికీ అందేలా చూస్తానని తెలిపారు. ఇంతకుముందు రూ.200 ఉన్న పింఛన్ రూ.2 వేలకు సీఎం కెసిఆర్ చేశారని, అలాంటి పింఛన్‌ను కేసీఆర్ రూ.5 వేలు పెంచబోతున్నారని తెలిపారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి రూ.3 వేల పింఛన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. వచ్చే నెల నుంచి రూ.400కే గ్యాస్ బండ వస్తుందన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని 2004లో గెలిపిస్తే ఆదివారం ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్నారన్నారని, పచ్చకామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లుగా.. తనలాగే నేను కూడా అందుబాటులో ఉండనని ప్రతాప్‌రెడ్డి అనడం అతని విజ్ఞతక్తే వదిలేస్తున్నానని తెలిపారు. జెండాలు, పార్టీలు మార్చిన కొమ్మూరికి ఓటేస్తే అభివృద్ధి జరగదని తెలిప్షారు. తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగా కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్,మంద యాదగిరి,వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి,చొప్పరి వరలక్ష్మి సాగర్,ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ఆకుల యాదగిరి,సర్పంచులు బద్దిపడగ లలిత,ముక్క కనకయ్య,దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి,తాళ్లపల్లి రాజమ్మ,భీమ్ రెడ్డి మధుసూదన్ రెడ్డి,ఓరుగంటి అంజయ్య,మాజీ జడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

క్రీడలలో గెలుపోటములను సానుకూలంగా స్వీకరించాలి

అంతర్జాతీయ క్రీడలలో ఎంపికైన శ్రీవాణి విద్యార్థులు



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

క్రీడలలో గెలుపోటములను సానుకూలంగా స్వీకరించినప్పుడే జీవితంలో అద్భుతంగా రాణిస్తారని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లి శ్రీవాణి హైస్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట శ్రీవాణి పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించి అంతర్జాతీయ స్థాయిలో ఆడటం అభినందనీయన్నారు. డిసెంబర్ 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు నేపాల్‌లో జరగనున్న అంతర్జాతీయ క్రీడాలలో శ్రీవాణి పాఠశాలకు చెందిన 11 మంది ఎంపికైన విద్యార్థులను శాలువాతో సన్మానించారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభను చాటి ప్రపంచ స్థాయిలో తెలంగాణను ముందు వరుసలో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల మల్లికార్జున్, శ్రీనివాస్ యాదవ్, శ్రీవాణి పాఠశాల యాజమాన్యం ఘనగోని శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

భారత రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ.. విద్యా, వైద్యాన్ని వ్యాపారంగా మారుస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ కె.లక్ష్మి నారాయణ అన్నారు. తెలంగాణ ఉద్యమ నినాదాలు ప్రభుత్వ విధానాలుగా మారకపోవడంతో ప్రజల బతుకుల్లో మార్పులు రాలేదన్నారు. అసమర్ధత, అబద్దాల, అహంకారంతో పాటు మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతత్వ కేసీఆర్ పాలనను ఓడించాలని పిలుపునిస్తూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్ర 24వ రోజైన ఆదివారం జహీరాబాద్, న్యాల్‌కల్, కోహిర్ మండలాల్లో సాగింది. ఈ సంద ర్భంగా జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి లక్ష్మి నారాయణ పూలమాలలు వేసి.. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేలకోట్ల కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబం తన్నుకుపోయిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పేరిట అడ్డూ అదుపులేని అవినీతి జరిగిందన్నారు. నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు అందలేదన్నారు. రైతుబంధు రైతులు కానీ రైతులకు జేబులు నింపుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసిన నియంతత్వ కేసీఆర్ పాలనను ఓడించాలన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విదేశాల్లో ఉన్న నల్ల ధనం తెచ్చి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ఇస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే భారీ ఎజెండాను ప్రకటించి మొండి చేయి చూపిందన్నారు. కానీ బడా కార్పొరేట్ కంపెనీలకు రూ.16లక్షల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. ప్రజల మధ్య కులమత విబేధాలు రెచ్చగొట్టే విధానాలు అమలు చేస్తూ, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. మోడీ విధానాలను 9 ఏండ్లుగా కేసీఆర్ సమర్థిస్తూ వచ్చారన్నారు. వీరికి మతతత్వ ఎంఐఎం పార్టీ మద్దతిస్తుందన్నారు. ఈ మూడు పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ ఓట్లు, సీట్ల రాజకీయం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో, దేశంలో దేశ సంపదను దోచుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ సర్కార్లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినాయక్ రెడ్డి, ఉపాధ్యాయ నేత సిహెచ్ రాములు, లక్ష్మారెడ్డి, ఎన్నార్, నైనాల గోవర్ధన్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేష్, జి నరసింహారెడ్డి, డీబీఎఫ్ రాష్ర కార్యదర్శి నాయకులు పులి కల్పన, సతీష్, కళాకారులు, సంధ్య, సౌజన్య, గౌస్, బాలు, రాము సతీషగ తదితరులు పాల్గొన్నారు.

స్థానికుడినే గెలిపించాలి



నవ తెలంగాణ-టేక్మాల్ : స్థానికుడిని గెలిపిస్తేనే సమస్యలు పరిష్కార మవుతాయని ఆందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బోడగట్, వేల్పుగొండ, కమ్మరి కథ, సూరంపల్లి, చెరువు ముందడి తండా, ఎల్లుపేట, షాబాద్, గ్రామాలలో పర్యటించిన అనంతరం ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారం కావాలంటే స్థానిక నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ నుంచి నిధులు తీసుకువస్తానని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి తెలంగాణలో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. సింగూరు నీటిని కాల్వల ద్వారా చెరువులు నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బాలయ్య, మాజీ జడ్పిటిసి ముక్తార్ బాబా, ఎంపీపీ చింత స్వప్న రవి, జెడ్పిటిసి ముక్తార్ బాబా, ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, శశిధర్ రెడ్డి నారాయణరెడ్డి, నారాయణ, పౌలు, ఆనందం, సాయిలు, సురేందర్ రెడ్డి, కిషన్, సుప్రజా భాస్కర్, వరలక్ష్మి, షబానా, బాలమణి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో 100 మంది యువకుల చేరిక



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణానికి చెందిన సుమారు వందమంది యువకులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. యువ నాయకులు భుజంగం సాయికుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు నర్సాపూర్ నియోజకవర్గంలో సునీత లక్ష్మారెడ్డి చేస్తున్న ప్రజాసేవకు ఆకర్షితులమై పార్టీలో చేరామనిభుజంగం సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగయ్యపల్లి గోపి, యువ నాయకులు బాజ సతీష్, తేజ,గణేష్, నర్సింలు, యాదుల్, శ్రీనివాస్, కృష్ణ,రాము, సంతోష్, బబ్బీ, నిఖిల్ తదితరులు ఉన్నారు.

మైనార్టీల అభివద్ధికి కేసీఆర్ కృషి

ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మైనార్టీల అభివద్ధి కోసం కషి చేసింది కేసీఆర్ మాత్రమేనని ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్ ప్యాలెస్‌లో ఆదివారం బీఆర్ఎస్ తరపున నిర్వహించిన మైనార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నారాయణఖేడ్ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి చెందిందన్నారు. మైనార్టీ సోదరులకు షాది ముబారక్ మరియు ఇమామ్, మౌజాన్‌లకు జీతాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌ది మాత్రమే అని కొనియాడారు. నారాయణఖేడ్‌లో భూపాల్‌రెడ్డిని హ్యాట్రిక్ ఎమ్మెల్యే చేసి కేసీఆర్‌ని సీఎంగా గెలిపించాలన్నారు. మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో మురికి కూపంలాగా ఉన్న ఖేడ్‌ను.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎంతో అభివృద్ధి చేశానన్నారు. కాబట్టి మరోమారు కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రూబీ నజీర్, ముజమిల్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

మైనంపల్లి నువ్వు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించు

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచి మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని, నేను చేసిన అభివృద్ధి ఏమిటో చూపిస్తానని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మైనంపల్లి హన్మంత్ రావుకు సవాల్ విసిరారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు కల్వకుంట,, నార్లాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి రాజకీయ అనుభవం లేని వ్యక్తిని మెదక్‌కు పంపిస్తే ఎలా అని దుయ్యబట్టారు. రాజకీయాల్లో ఏమి తెలవని పిలగాన్ని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మళ్లీ వెనక్కి వెళ్తామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అన్ని కులాల వారికి సముచిత స్థానం కల్పించారన్నారు. తనను గెలిపిస్తే ఐదేళ్లు మీకు సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, నందు జనార్ధన్ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, ఎంపీపీ సిద్దరాములు, గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీ నర్సింలు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, బీ ఆర్ ఎస్ నాయకులు భాస్కర్ రావు, అందేకొండల్ రెడ్డి, పప్పుల బాపిరెడ్డి, నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పద్మాదేవేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ రామచందర్



నవతెలంగాణ-మెదక్

మాలల సమస్యలను పరిష్కారిస్తామన్న బీఆర్ఎస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు అని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు రామచందర్ అన్నారు. ఆదివారం మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్‌లో పద్మాదేవేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రపంచ మేదావి భారత రాజ్యాంగ పితామహుడు, భారత రత్న డాఎంబాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని స్థాపించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా, రుణమాఫీ అందిస్తున్నది కేసీఆర్ ప్రభుత్వమన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తాలూకా అనిల్, కన్వీనర్ నల్లాల కనకరాజు, కో కన్వీనర్ జి. యాదవ్, నాయకులు జిల్లా సుధాకర్, లక్ష్మణ్, కంబాల పోచయ్య, ఇసాక్, నాగేష్, రాము షా, రాజు తదితరులు పాల్గొన్నారు.

సతీష్‌కుమార్‌తోనే హుస్నాబాద్ అభివృద్ధి

ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి అల్లుడు



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్‌కుమార్‌తోనే హుస్నాబాద్ అభివృద్ధి జరిగిందని ఆయన అల్లుడు డాక్టర్ అనురాగ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి, పందిళ్ళ, మహమ్మదాపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో గ్రామ, గ్రామానికి బీటీ రోడ్లు, సిసి రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, వివిధ సామాజిక భవనాలు, పాఠశాలలు, తాగునీరు, సాగునీరు అలాగే హుస్నాబాద్ మున్సిపాలిటీని బ్రహ్మాండంగా సతీష్ కుమార్ అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్‌ను మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవసాని సుశీల, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని, ఎంపీపీ మానస కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం ఓట్లన్నీ బీఆర్ఎస్‌కే



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని గౌడ సంఘం ఓట్లన్నీ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకే వేస్తామని ఆదివారం సిద్దిపేటలోని శివానుభవ మండపంలో తీర్మానం చేశారు. ఈ తీర్మాన పత్రాన్ని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు చేతుల మీదుగా రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గౌడ కులస్తులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించిందన్నారు. నీరా అమ్మడానికి నెక్లెస్ రోడ్ పై భవనం ఏర్పాటు చేశారని, ఈ మధ్యనే సిద్దిపేటలో కల్యాణ మండపాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. మనకు అన్ని రకాలుగా అండగా ఉన్న మంత్రి హరీశ్‌రావుకు ఈ సమయంలో అండగా ఉండి, ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపిద్దామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ అన్నగొని వినోద్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు ,కుల సంఘ నాయకులు, బిఆరెస్ నాయకులు, బాలకిషన్ గౌడ్, ప్రకాష్ గౌడ్, మారుపల్లి శ్రీనివాస్ గౌడ్, సత్యం గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయశ్రీ అవార్డును అందుకున్న అడ్వకేట్ బిక్షపతి



నవతెలంగాణ-మిరుదొడ్డి

న్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని లింగుపల్లి గ్రామానికి చెందిన పెద్ద లింగన్నగారి బిక్షపతి న్యాయశ్రీ అవార్డును అందుకున్నారు. రవీంద్రభారతిలో హైకోర్టు న్యాయమూర్తి సూర్య పల్లి నంద, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్‌ల చేతుల మీదుగా బిక్షపతి న్యాయశ్రీ అవార్డును అందుకున్నారు. మెగా సిటీ కళావేదిక ఆధ్వర్యంలో న్యాయశ్రీ అవార్డు-2023ను ప్రధానం చేశారు. హైకోర్టు జిపిలు, సీనియర్ న్యాయవాదులు, మదర్ ఫౌండేషన్ సభ్యులు, అవార్డు గ్రహీతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బిక్షపతి న్యాయశ్రీ అవార్డును అనుకోవడం పట్ల అడ్వకేట్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

చెరుకు శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలి

ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

చెరుకు శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి విజయం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ లను మేనిఫెస్టోతో అన్ని వర్గాలు ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. బీద, నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీ అందించాలని కోరారు.

పల్లా గెలుపు కోసం ప్రచారం



నవతెలంగాణ-చేర్యాల

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిపించాలని కోరుతూ ఆదివారం చేర్యాల మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో సర్పంచ్ ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది మహిళలు ఇంటింటికి తిరుగుతూ తిలకం పెడుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లత,ఎంపీటీసీ మిట్టపల్లి సులోచన శ్రీనివాస్ రెడ్డి, మహిళా కార్యకర్తలు నాగిరెడ్డి పద్మ, పోలోజు విజయ, పంజాల రేణుక, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు కట్కూరు శ్రీరాములు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బొడుగం మహిపాల్, జంబీయే రాజు, ఎల్ల స్వామి, గంగరబోయిన స్వామి పాల్గొన్నారు.

మామ కోసం అల్లుడి ప్రచారం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో సతీష్ కుమార్ అల్లుడు డా:అనురాగ్ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ సతీష్ కుమార్‌కు ఓటు వేయాలని ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుతో గౌరవెల్లి గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. రైతుబంధు, రైతు బీమా, బీసీ బందు, ఆసరా పెన్షన్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ వాళ్ళ కల్లబొల్లి మాటలు నమ్మవద్దని రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. సతీష్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ లేబర్ కోపరేటివ్ డైరెక్టర్ దండగుల రాజ్యలక్ష్మి, జెడ్పిటిసి భూక్యమంగా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసర్ల అశోక్ బాబు, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు పరశురాం, అక్కన్నపేట విద్యార్థి విభాగం అధ్యక్షుడు పుల్లూరి శ్యామ్, యూత్ అధ్యక్షులు సంపత్, గౌరవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బైరగొని శ్రీనివాస్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మజ్జిగ మధు, రామస్వామి, పెద్ది సంపత్, జంగపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో కాంగ్రెస్ కుదేలు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోంది. ఒకవైపు పోలింగ్ తేదీ దగ్గర పడుతున్నా ఆ పార్టీ ప్రచారంలోనూ ఎక్కడా జోష్ కనిపించడం లేదు. ఇప్పటికే ఆ పార్టీకి చేతులెత్తేసే పరిస్థితి తలెత్తింది. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం హుస్నాబాద్‌లో నిర్వహించిన ఆ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకగాంధీ సభ అట్టర్ ప్లాప్ అయింది. సభకు జనాన్ని తరలించినప్పటికీ వచ్చిన జనాన్ని సభలో కూర్చుండబెట్టడంలో, సభ పూర్తయ్యే వరకు జనాన్ని సభలో ఉంచడంలో పార్టీ క్యాడర్ ఘోరంగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుకున్న దానికంటే తక్కువ జనమే వచ్చినప్పటికీ వచ్చిన జనం ప్రియాంకగాంధీని చూడకుండానే వెళ్లిపోవడం గమనార్హం. సభ మొత్తం చప్పగా సాగడంతో ఆ పార్టీ క్యాడర్‌లో నైరాశ్యం మొదలైంది. హుస్నాబాద్‌లో కాంగ్రెస్ గ్రాఫ్ రోజుకు రోజుకు తగ్గుతుండగా కనీసం ప్రియాంకగాంధీ సభతోనైనా ఊపు వస్తుందని అందరూ భావించారు. ఆ సభ అట్టర్‌ప్లాప్ కావడం కాంగ్రెస్ శ్రేణులను మరింత నిరాశకు గురి చేస్తోంది. సభను జనం పెద్దగా పట్టించుకోలేదు. అసలు సభ జరిగినట్లు జనానికి, కనీసం పట్టణ ప్రజలకు కూడా తెలియలేదు. రోడ్లపై ఒకరిద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, కాంగ్రెస్ గాలి ఉందని ప్రచారం చేస్తున్నప్పటికీ.. సాధారణ ఓటర్లను ఎవరికి కలిసినా.. ఎమ్మెల్యే సతీష్‌బాబు మంచోడని, ఆయననే గెలిపించుకుంటామంటూ.. బహిరంగంగా చెప్తున్నారు.



గ్రామాల్లోనూ.. వివిధ పథకాల లబ్ధిదారులు తాము కేసీఆర్‌కు సతీష్ బాబుకు ఓటేస్తామంటున్నారు. కరీంనగర్ నియోజకవర్గాన్ని వదిలిపెట్టి ఎన్నో ఆశలతో హుస్నాబాద్‌కు వలస వచ్చిన పొన్నం ప్రభాకర్‌కు ఇక్కడ సరైన క్యాడర్ దొరకలేదు. దీంతో కొంతమంది పాత క్యాడర్‌ను పట్టుకొని ప్రచారంలో దూసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. కొత్త క్యాడర్ దొరకకపోవడం, ఉన్న క్యాడర్ ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించడంలో విఫలం కావడంతో ఆయన గెలుపుపై ఆశలు సన్నగిల్లుతున్నాయని ఆ పార్టీ నాయకులే చెప్పడం విశేషం. పార్టీ అధిష్టానం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డిని కాదని పొన్నం ప్రభాకర్‌కు టికెట్ కట్టబెట్టడంతో ఇక్కడ ఉత్సాహంగా ప్రచారాన్ని ప్రారంభించిన ఆయనకు నిరాశే మిగిలే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే, ముల్కనూర్ సహకార బ్యాంకు చైర్మన్ అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి వర్గం పొన్నంకు సహకరించక పోగా.. తాము సతీష్‌బాబు వెంటే ఉంటామని బహిరంగంగా చెప్తున్నారు. ప్రారంభంలో వివిధ పార్టీల నుంచి కొంతమంది కాంగ్రెస్‌లో చేరినప్పటికీ గడిచిన రెండు మూడు రోజులుగా చేరికలపరంపర పూర్తిగా నిలిచిపోయింది. అంతేకాకుండా చేరిన వారు కూడా పార్టీ కోసం సరిగ్గా పని చేయకపోవడం, ఎన్నికల ప్రచారానికి ముందుకు రాకపోవడంతో పొన్నం ప్రచారం మందకొడిగా కొనసాగుతోంది. నియోజకవర్గంలోని హుస్నాబాద్ పట్టణంలో పార్టీ కొంత మెరుగై ఉన్నప్పటికీ ఇటీవల ఆ ప్రభావం తగ్గినట్లు అనిపిస్తోంది. అక్కన్నపేట, చిగురు మామిడి, కోహెడ మండలాల్లో కొంత ప్రభావం చూపగలిగిన పొన్నం కరీంనగర్ జిల్లా పరిధిలోని సైదాపూర్, హనుమకొండ జిల్లా పరిధిలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లిలో ఏమాత్రం ప్రభావం చూపలేక పోతున్నారు.

దీంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో పొన్నం ప్రభాకర్ గెలుపు సాధ్యాసాధ్యాలపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లోనే కొంతమంది బాహాటంగా పొన్నం వైఖరిని విమర్శించడం గమనార్హం. నియోజకవర్గానికి పొన్నం కొత్తగా వచ్చినప్పటికీ పార్టీ కోసం పని చేయాలనుకునే క్యాడర్‌లో నిరాశ పెరుగుతుండడంతో ఆ పార్టీ గెలుపుపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల ప్రచారానికి మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండడం, పొన్నం ఎన్నికల ప్రచారం అంతగా ఆకట్టుకోలేకపోవడం కాంగ్రెస్ పార్టీ గెలుపుపై ఆశలు సన్నగిల్లుతున్నట్లు తెలుస్తోంది. దీనిని బట్టి చూస్తే టీఆర్ఎస్ అభ్యర్థి వోడితల సతీష్ కుమార్ హ్యాట్రిక్ కొట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీ పేట వార్డులో కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాసమధు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది చెరుకు శ్రీనివాస్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. కాంగ్రె స్ అంటేనే పేదల పార్టీ అని, పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్‌కు ఓటెయ్యాలని కోరారు. కర్ణం పల్లి రమేష్ గౌడ్,పలువురు పాల్గొన్నారు.

సారు కారు బీఆర్ఎస్‌దే సర్కారు

నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణలో సారు కారు బీఆర్ఎస్‌దే సర్కారు అని బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బంధు సమితి మండలాధ్యక్షులు సాయిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో పలు కాలనీలో గజ్వేల్ అసెంబ్లీ అభ్యర్థి కేసీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగజ్వేల్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి సిఎం కెసిఆర్ లక్ష మెజారిటీతో గెలిపించుకోని రాష్ట్రానికి కానుక ఇవ్వనున్నమన్నారు. ప్రజలలో బీఆర్ఎస్ అదరణ చూసి బిజెపి నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అవినీతి, అక్రమాలు, ప్రధాన మంత్రి మోడీ నేతృత్వంలో నియంత, నిరంకుశ పాలన సాగుతోందన్నారు. బడా కార్పొరేట్ సంస్థలకు ఊతమిస్తూ,



రైతుల సమస్యలను గాలికోదిలేశారని తెలిపారు. దేశంలో బీజేపీకి ప్రత్నామ్యాయంగా బీఆర్ఎస్ అని అన్నారు. కార్యక్రమంలో కొండపోశమ్మ ఆలయ డైరెక్టర్ మాధవరెడ్డి,అత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, వంటి మామిడి మార్కెట్ కమిటి డైరెక్టర్ కటకం ప్రవీణ్‌చారి, గ్రామాద్యక్షులు అజయ్ రెడ్డి, నాయకులు లక్ష్మా రెడ్డి, ఆకుల అనిల్, నాగిరెడ్డి, ర్యాకం స్వామి,బాబు,నాని,రాములు, కుమార్,పాపోల్ల రాజు, నవీన్,ప్రవీణ్ రెడ్డి,కర్ణాకర్, తదితరులున్నారు

బీఎస్పీతోనే సమన్యాయం



నవతెలంగాణ-దుబ్బాక/ దుబ్బాక రూరల్

ఏళ్ల తరబడి దుబ్బాకను అగ్ర కులాల వారే పాలిస్తున్నారని ప్రభు త్వాలెన్ని మారినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బతుకులు మారండం లేదని బీఎస్పీ దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షుడు జింక సంజీవ్ విమర్శిం చారు. సమన్యాయం దక్కాలన్నా, మన బతుకులు మారాలన్నా అది కేవలం బీఎస్పీతోనే సాధ్యమౌతుందని స్పష్టం చేశారు. ఆదివారం బీఎస్పీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి సల్కం మల్లేశం యాదవ్‌కు మద్దతుగా అక్బర్ పేట భూంపల్లి మండలంలోని చిన్న నిజాంపేట, రామేశ్వరంపల్లి, కూడవెళ్ళి, నగరం, తాళ్ళపల్లి, పోతారెడ్డిపేట, చిట్టాపూర్, మోతె, కాసులాబాద్ గ్రామాల్లో రోడ్‌షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి అగ్ర పార్టీలను ఓడించాలని కోరారు. బీఎస్పీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి అనాజీపూర్ సంజీవ్,ఉపాధ్యక్షుడు నగరం రమేశ్,కోశాధికారి ఎడ్ల శంకర్,ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేశ్, అక్బర్ పేట భూంపల్లి మండలాధ్యక్షుడు యాదగిరి, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం మండల పరిధిలోని వడ్లూర్ గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు రాజ్యాంగాన్ని అణచివేసే యత్నం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వాలకు అంబేద్కర్ వాదులు తగిన గుణపాఠం చెప్పాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసూరి మల్లికార్జున్ విజ్ఞప్తి చేశారు.

యువకులు క్రీడారంగంలో ముందుకు సాగాలి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిదిలోని దౌలాపూర్ గ్రామంలో స్థానిక యువకుల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ యువకులు. క్రీడలలో రాణించాలని అన్నారు. క్రీడలు యువకులకు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. క్రీడల వల్ల దేహదారుఫ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుంది అని తెలిపారు. బిఅరెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాన క్రీడాకారులు క్రీడా ప్రాంగణాలు నిర్మించడం జరిగింది అన్నారు. యువకులకు కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, బిఅరెస్ మహిళ విభాగం మండల నాయకురాలు కొన్నే జయమ్మ, ఉపసర్పంచ్ జూపల్లి భాస్కర్, చిల్కురి మధుసూధన్ రెడ్డి ,బిఅరెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జూపల్లి మధు, నాయకులు బంగారి, ముక్కెర నాగరాజు, ముక్కెర సంజయ్ స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి



నవతెలంగాణ-మిరుదొడ్డి

బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్ కిష్టయ్య అన్నారు. ఆదివారం దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలం అల్వాల చర్చిలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్ కిష్టయ్య ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తి దాడికి జరిగిన త్వరగా కోలుకోవడంతో అల్వాల చర్చిలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రార్థనలు చేశారు. ప్రజల ఆశీస్సులతో త్వరగా కొత్త ప్రభాకర్ రెడ్డి కోలుకొని ప్రజల్లోకి రావడం జరిగిందన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రిస్టియన్ల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దిలీప్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ప్రసాద్ రాజు, మధు హైమద్ పాల్గొన్నారు.

వైభవంగా కొనసాగుతున్న అష్టాదశ శక్తిపీఠ ప్రతిష్ఠ మహోత్సవాలు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక శివారులోని ఆనంద నిలయం ఆవరణలో అష్టాదశ శక్తి పీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు వేద పండితుల ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం ఉదయం గురువందనము, ప్రాతఃకాల పూజలు, మూలమంత్ర జపములు, చండీ పారాయణము, వేద పారాయణము, అష్టాదశ శక్తి పీఠముల, అనుష్ఠానములు, గణపతి, మంటప దేవతాహోమములు, బింబసంస్కారము, మహాన్నహనము. సాయంత్రం నాలుగు గంటలకు చండీహోమము, రుద్రహోమములు, ధాన్య, శయ్య, ఫల, పుష్ప హిరణ్యాధివాసములు, షోడష తత్వన్యాసము, హారతి, మంత్రపుష్పము, వేదస్వస్తి, తీర్థ ప్రసాదములు, భగవన్నామస్మరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అష్టాదశ శక్తిపీఠ ట్రస్ట్ సభ్యులు, ఆనంద నిలయం ట్రస్ట్ సభ్యులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

కార్మిక నాయకుడిని అసెంబ్లీకి పంపిద్దాం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

'కార్మిక నాయకుడిని అసెంబ్లీకి పంపిద్దాం.. సీపీఐ(ఎం) అభ్యర్థి జె.మల్లిఖార్జున్ గెలిపిద్దాం' అంటూ ఆ పార్టీ కార్యకర్తలు బొల్లారంలో ఆదివారం ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్, కేబీఆర్ కాలనీ, వైయస్సార్ కాలనీలలో పర్యటించి.. సుత్తి కొడవలి సుక్క గుర్తుకు ఓటేసి మల్లికార్జున్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భాస్కర్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



Format C-1

(For candidate to publish in Newspapers,TV)

Declaration about Criminal cases:

(As per the judgment dated 25th September,2018 of the Hon'ble Supreme Court in WIP(Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs Union Of India & Anr,)

Name and address of Candidate	:	**NEELAM @ NILAM MADHU**
Name of Political Party	:	**BAHUJAN SAMAJ PARTY**
Name of Election	:	**General Legislative Assembly Election 2023**
Name of Constituency	:	**040- PATANCHERU**

I NEELAM @ NILAM MADHU, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

(A) Pending criminal cases

Sl. No.	Name of the court	Case no. and dated	Status of case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)	
1.	Hon'ble JFCM at Sangareddy	FIR No 477/2023 PS - Ameenpur	Investigation stage	Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC	Complained by Constable On 30th Sep 2023 at 10.30 am Neelam Madhu with 35 members took procession without permission
2.	Hon'ble JFCM at Sangareddy	FIR No 691/2023 PS - Patancheru	Investigation stage	Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC	Complained by Head Constable that on 30th Sep 2023, Neelam Madhu and Associates gathered at Mythri Ground and moved under rally through National High Way - 65 firing Crackers.
3.	Hon'ble JFCM at Sangareddy	FIR No 85/2023 PS - Jinnaram	Investigation stage	Section 147, 148, 109, 452, 324, 306/511 r/w Section 149 of IPC	Kummari Prabhakar complained that Neelam Madhu Mudiraj abused him and threatened with dire consequences.
4.	Hon'ble JFCM at Sangareddy	FIR No 284/2023 PS - Patancheru	Investigation stage	Section 120B, 420, 468, 471, 447, 427, 506 r/w Section 34 of IPC	Dispute between the Directors of yoga sai Health Resources. No direct allegation against Neelam Madhu, Complainant claims that local sarpanch Neelam Madhu is involved
5.	Hon'ble JFCM at Sangareddy	FIR No 191/2023 PS - Patancheru	Investigation stage	Section 188, 290 of IPC and Section 3 of PDPP Act	For displaying the banner on National Highway 65 causing hindrance to the flowing traffic
6.	Hon'ble JFCM at Sangareddy	FIR No 192/2023 PS - Patancheru	Investigation stage	Section 143, 332, 506, 188, 109 r/w Section 149 of IPC	Obstructing the removal of Flexies and Hoardings which were placed beside the road of Patacheru to Isnapur
7.	Hon'ble JFCM at Sangareddy	FIR No 338/2022 PS - Patancheru	Investigation stage	Section 420, 406, 120B, 447 of IPC	Complaint filed disputing the authority of execution of Sale Deed in favour of Neelam Madhu
8.	Hon'ble JFCM at Sangareddy	FIR No 149/2022 PS - Patancheru	Investigation stage	Section 120B, 420, 406, 504, 416, 423, 464, 471, 506 r/w Sec 34 of IPC	Complainant P. Venugopal disputed the Authority of another Director for selling the Plot in favour of Neelam Madhu.
9.	Hon'ble JFCM at Sangareddy	FIR No 687/2021 PS - Patancheru	Investigation stage	Section 420 of IPC	Sale of Plot to Neelam Madhu by Bhasker Reddy, subsequently Neelam Madhu sold the same to others. In Charge Sheet Neelam Madhu's name is excluded as "no case against him"
10.	Hon'ble JFCM at Sangareddy	FIR NO 376/2021 PS - Patancheru	Investigation stage	Section 447, 427, 504 & 506 of IPC	Alleged that she came to know that Neelam Madhu occupied the Plot and found some constructions

(B) Details about cases of conviction for criminal offeces

Sl. No.	Name of the court and Date(s) of order(s)	Descriiption of offence(s) & Punishment imposed	Maximum punishment imposed
	Nil	Nil	Nil

నవతెలంగాణ 7

సంగారెడ్డి

సోమవారం | 27.11.2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కౌన్సిలర్ గోపాలమ్మ, సత్యనారాయణ, వెంకటయ్య, వెంకటేష్, వెంకట్, నాని, నాగరాజు, శైలేష్, శ్రీకాంత్, రాజు, గణేష్, బాలయ్య, చెన్నయ్య, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి సమక్షంలో మున్సిపాల్టీకి చెందిన పలువురు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు శంకర్ ఆధ్వర్యంలో దాదాపు 20 మంది కార్యకర్తలు గులాబీ కండువాలు కప్పుకున్నారు.



కొండాపూర్ : మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణలోనే ఉన్నాయన్నారు. ఆ అభివృద్ధి పనులు ఇలాగే కొనసాగుతూ.. మరింత అభివృద్ధి జరగాలంటే మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలన్నారు. స్థానికంగా ఈసారి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎం.విట్టల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, జెడ్పీటీసీ పద్మావతి పాండురంగం, బీఆర్ఎస్ ఎన్నికల మండల ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి, ఎస్ఎంసీ హైదరాబాద్ చైర్‌పర్సన్ అనిత నాయక్, సర్పంచ్ శివలీల జగదీశ్వర్, ఎంపీటీసీ రాందాస్, ఉపసర్పంచ్ రామప్ప తదితరులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్ : మండలంలోని రాజోల, మామిడ్గి, కల్‌బేమల్, రేజింతల్, చినిగేపల్లి, మెటల్‌కుంట గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు రాజోల పాండురంగరావు పాటిల్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోమారు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో నాయకులు ముంగి నరసింహ రెడ్డి , పాండు రంగారావు పాటిల్, కుతుబోద్దిన్, సాయి అరుణ్ రెడ్డి, మహిపాల్, పీటర్, తుక్కారెడ్డి, చంద్రప్ప, కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.



హత్నూర : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతీ గడపకు తిరుగుతూ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరిన్ని సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలంటే కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో సునీత లక్ష్మారెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకులు రాజు గౌడ్, రమేష్ జహీర్ వాజిద్ కిషోర్ గౌడ్ సుధాకర్ గౌడ్ శివకుమార్ గౌడ్ మల్లేష్ వీరేష్ కృష్ణ గౌస్ మస్యూరి మల్లేశం ఎర్రోళ్ల సుధాకర్ వెంకటేష్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాన్ని బీహార్ తరలించేందుకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీహార్‌కు చెందిన హరి భజన్ యాదవ్(60) ఉపాధి కోసం వచ్చి.. బొల్లారం మున్సిపల్ పరిధిలోని మల్లన్న బస్తీలో నివాసం ఉంటున్నాడు. కాగా ఆదివారం ఉదయం గుండె నొప్పి రావడంతో హరి భజన్ మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యులు బీహార్‌లో ఉండడంతో.. మృతదేహాన్ని అక్కడికి పంపించాలని బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ కృష్ణారెడ్డిని మృతుడి కుటుంబ సభ్యులు వేడుకున్నారు. వెంటనే ఆయన స్పందించి అంబులెన్స్ మాట్లాడి, పదివేల సాయాన్ని అందించి.. మృతదేహాన్ని బీహార్‌కు తరలించారు. దాంతో ఆ కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మెహబూబ్‌సాని దర్గాలో చంద్రారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బీ.సీ కాలనీకి చెందిన మహబూబ్ సాని దర్గాలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి చాదర్, పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు వెంకట్, నాగరాజు, వెంకటయ్య, నరేందర్, గౌస్, దిగంబర్ , శైలేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

నవతెలంగాణ-గుమ్మడిదల



ఇప్పటివరకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధిని చూసి.. మరోమారు ఓటు వేసి ఆశీర్వదించాలని పటాన్చెరువు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని అన్నా రం, దోమడుగు, బొంతపల్లి, వీరన్నగూడెం, గుమ్మడిదల, తదితర గ్రామా ల్లో ఆదివారం రోడ్ షో నిర్వహించి.. ప్రచారం చేపట్టారు. ప్రచారం నిర్వ హించారు ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభు త్వ నిధుల తోపాటు సీఎస్ఆర్, జివిఆర్ ఎంటర్ప్రైజెస్ స్వంత నిధులతో గ్రామాల్లో కులమతాలకతీతంగా ఆలయాలు వివిధ అభివృద్ధి పనులు చేశా మన్నారు. కాబట్టి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

అన్నారం పంచాయతీ పరిధిలోని ప్రకృతి నివాస్ కాలనీకి చెందిన సుమారు 50 మంది యువకులు వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మెన్ సామల దేవేందర్ రెడ్డి, సర్పంచ్ అభిషెట్టి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీనే లక్ష్యం



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ లక్ష్యంతో ప్రచారం నిర్వహిస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, జడ్పీటీసీ ఉమా అన్నారు. ఆదివారం నంగునూరు మండలంలోని బద్దిపడగ, సిద్దన్నపేట గ్రామాల్లో సర్పంచులు వేముల కొండల్ రెడ్డి, డాకూరి కనకవ్వ,సీనియర్ నాయకులు వేముల వెంకట్ రెడ్డి, నాయిని పద్మారెడ్డి, సంగు పురేందర్, ఎంపీటీసీలు ఎడ్ల జ్యోష్న,బెదురు తిరుపతిల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి, సొసైటీ ఛైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రాగుల సారయ్య, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, కూతురు రాజిరెడ్డి, కోమండ్ల రామచంద్రారెడ్డి, డాకూరి భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు గోవిదారం రవి తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపరులు, భూకబ్జా కోర్లను ఓడించండి

నవతెలంగాణ-చేర్యాల



అవినీతిపరులు, భూకబ్జా కోర్లను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని, అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న సీపీఐ(ఎం) జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం చేర్యాల పట్టణంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ, అవినీ తికర కాంగ్రెస్, అవకాశవాద బీఆర్ఎస్‌ను చిత్తు గా ఓడించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సీపీఎం నాయకులు ప్రభాకర్, ఇప్పకాయల శోభ, పోలోజు శ్రీహరి, రాళ్లబండి చందు, బోయిని మల్లేశం, నూర్బీ, మేర్గోజు ప్రవీణ్, లావణ్య, రమ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని గుండ్లమాచ్‌నూర్ గ్రామంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐఎస్ఎస్‌డీ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజకీయ పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయన్నారు. కోట్లాది మంది ప్రజలకు విద్యా, వైద్యం సదుపాయాలు హక్కుగా పొందే అవకాశంతో పాటు అనేక పరిపాలనా రాజకీయ, సామాజిక ఆర్థిక హక్కులు ప్రజలకు భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలకు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ వెంకటరెడ్డి గ్రామాధ్యక్షులు వెంకటేష్ శ్రీనివాస్ హృదయ దురుగయ్య శ్రీనివాస్, రవీందర్, మహేష్, నాగేష్, నాగరాజు, శ్రీకాంత్, మల్లేష్, సాయి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో జహీరాబాద్ స్థానిక అంబేద్కర్ భవనంలో 74వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయురాలు సువర్ణమ్మ పాల్గొని రాజ్యాంగ విశిష్టతను తెలిపారు. బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నాయ కులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని రాజ్యాంగం విశిష్టతను నేటి పాలకులు అనుసరిస్తున్న తీరును వివరించారు. నేటికీ రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు పరచకపోవడం చాలా విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు, వద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జహీరాబాద్ నాయకులు,డిడ్గి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-ఝరాసంగం, కోహిర్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 68,69,70,71 పోలింగ్ బూత్‌లను, అలాగే కోహీర్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల ఇంచార్జి అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదివారం పరిశీలించారు. ఝరాసంగంలో ఒకే దగ్గర పక్కపక్కనే బూత్‌లు ఉండ డంతో.. ఓటర్ల సౌకర్యార్థం దూర దూరాన ఏర్పాటు చేసి రద్దీ లేకుండా చూసుకోవాలని సూచించారు. బూత్‌లలో ఎలాంటి ప్రదర్శనలు, పోస్టర్లు లేకుండా చూసు కోవాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పనపై అధికారుల తో ఆరా తీశారు. పోలింగ్ బూత్‌లకు సాధారణ ఎన్నికల పేర్లను రాయించాలని ఆదేశించారు. ఆయన వెంట నాయబ్ తహసీల్దార్ యాసీన్, కార్యదర్శి స్వప్న, బీఎల్ఓలు ఉన్నారు.

కేతకిలో పూజలు..

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం కుటుంబ సమేతంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జహీరాబాద్ సివిల్ కోర్టు జడ్జి అనూష ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించు కున్నారు. ఆలయ అధికారులు, చైర్మన్ నీలా వెంకటేశం శాలువా పూలమాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఓట్ల లెక్కింపుపై సూపర్‌వైజర్లకు శిక్షణ



నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

ఓట్ల లెక్కింపు కేంద్రాలలో విధులు నిర్వహించే సూపర్ వైజర్, అసిస్టెంట్ సూపర్ వైజర్లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ గురించి ఆదివారం శిక్షణ ఇచ్చారు. జిల్లా మాస్టర్ ట్రైనర్ ప్రధాన అధికారి అయోధ్య రెడ్డి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం సిద్దిపేట పట్టణం పొన్నాల శివారులో గల ఇందూరు కళాశాలలో జిల్లాలోని 4 నియోజకవర్గాలకు సంబంధించి సిద్దిపేట నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు డి బ్లాక్ ను, హుస్నాబాద్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు సి బ్లాక్, గజ్వేల్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు ఇ బ్లాక్, దుబ్బాక నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు ఏ బ్లాక్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం కౌంటింగ్ సూపర్వైజర్లు,సెక్టర్ అధికారులుగా నియమితులైన సెక్టర్ అధికారులతో సమావేశం నిర్వ హించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత సైతం ఈవీఎం మిషన్లను ఆయా మార్గాల గుండా ఇందూరు కళా శాలలోని స్ట్రాంగ్ రూములలో చేర్చే వరకు పూర్తి బాధ్యత సెక్టార్ అధికారులదేనన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికల ప్రక్రి య సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో దుబ్బాక, హుస్నా బా ద్ ఆర్వోలు గరిమా అగ్రవాల్, బెన్ షాలం, ఎలక్షన్ సూప రిండెంట్ రామేశ్వర్, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి : చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సదాశివపేట



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమానికి పాటుపడుతానని.. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని.. నేడు దేశానికే తెలంగాణ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, వాటిని నమ్మొద్దన్నారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. అలాగే సంగారెడ్డిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ, పార్టీ మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆరిఫోద్దిన్, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు తదితరలుఉ పాల్గొన్నారు.

సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణనగర్ కాలనీకి చెందిన 100 మంది యువకులు బీఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో దురోజీ నాగరాజు, మన్నే నరేందర్, నాని, విష్ణు శివ, చిన్నశివ, అశ్వక్, కార్తీక్, బన్నీ,రాఘవేందర్, శరత్ తదితరులు పాల్గొన్నారు. వనభోజనాల్లో పాల్గొన్న చింతా ప్రభాకర్

మండంలోని పెద్దాపూర్ గ్రామ శివారులో సంగారెడ్డి తాలూకా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్తీక మాస వనభోజనం కార్యక్రవ ంలో చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో వనభోజనం నిర్వహించడం శుభసూచకమన్నారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు అని ఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపూర్, తుర్కపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్‌రెడ్డితో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇవ్వడానికే దిక్కు లేదని.. కానీ ఆ నాయకులు ఇక్కడికి వచ్చి ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. కర్ణాటక మోడల్‌ను నమ్ముకుంటే కటిక చీకట్లో బతకాల్సి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారని, భవిష్యత్‌లో మరిన్ని పథకాలు తీసుకువస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం పంచిన భూములను అమ్మే హక్కును కల్పిస్తదని,ప్రజలు ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీఆంఎస్ మ్యానిఫెస్టోలోని ప్రతి పథకాన్ని సీఎం కేసీఆర్ అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పరమేష్,స్థానిక ఎంపీటీసీ చాంగిబాయి బాక్షిరాం, సర్పంచ్ నర్సమ్మ,కిషన్ నాయక్ తాండా సర్పంచ్ సంగ్యా నాయక్, ఉప సర్పంచ్ సత్యనారాయణ, గ్రామ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాదసభకు భారీగా తరలి రావాలి

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలం డాకూర్ శివారులోని కేసీఆర్ గ్రౌండ్‌లో నేడు(సోమవారం) నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయ వంతం చేయాలనీ, సభకు భారీగా తరలిరావాలని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిలుపునిచ్చారు. సభా స్థలిలో ఏర్పాట్ల, సభాస్థలి, హెలిపాడ్, గ్యాలరీను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. సభకు భారీగా తరలివచ్చి ఆశీర్వదించాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభ ద్వారా గత అయిదేండ్లలో అటు రాష్ట్రంలో ఇటు అందోల్ లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించబోతున్నామన్నారు. అందోల్ నియోజకవర్గంలోని 9 మండలాల నుంచి భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కేసీఆర్ గెలిస్తేనే మన జీవితాలు బాగుపడతాయన్నారు. ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ బిక్షపతి, మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్, మాజీ జెడ్పీ చైర్మెన్ బాలయ్య, మాజీ మార్కెట్ చైర్మన్‌లు నారాయణ, గంగా జోగినాథ్, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మల్లికార్జున్, మాజీ ఎంపీపీ రామా గౌడ్, పట్టణ అధ్యక్షులు శ్రీధర్, నాయకులు చాపల వెంక టేశం, శంకర్, అర్పత్, మహేష్ యాదవ్, నాగరాజు, అశోక్, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిపక్ష పార్టీలను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్‌లో కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీలను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మెన్ రామచందర్ ప్రజలకు సూచిం చారు. అందోల్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆది వారం రాష్ట్ర మాల సంఘాల జెఏసీ ఆధ్వర్యంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌కు రాష్ట్ర మాల సంఘాల జేఏసి సంపూర్ణ మద్దతు ప్రకటి స్తున్నట్టు ఆయన తెలిపారు. అందోల్ నియోజక వర్గంలోని తొమ్మిది మండలాల మాల కులస్తులు చంటి క్రాంతికిరణ్‌కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కన్వీనర్ కనకరాజు, వైస్‌చైర్మెన్ నాను, అనిల్, కో కన్వీనర్ మాధవ్, నాయకులు రామకృష్ణ నగేష్ సాయి కృష్ణ చంద్రమౌళి గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఫ్లెక్సీ చించివేత

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని తునికి మక్త గ్రామంలో ఆదివారం ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి రోడ్డు షో నిర్వహిస్తుండగా బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో భాగంగా బీజేపీ తూప్రాన్ సభకు వెళుతున్న వాహనం అద్దాలను బీఆర్ఎస్ కార్యకర్తలు పగలగొట్టడంతో కోపోద్రేకులైన బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రచార రథంకు ఉన్న కేసీఆర్ ఫ్లెక్సీని చించి నిరసన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీని చించడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. స్థానిక నాయకులు కలుగచేస్కొని ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగకుండా శాంతింపజేశారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

నవతెలంగాణ- గజ్వేల్

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో తోకల రంగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ అన్ని విధాలు ఆదుకుంటుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, జెడ్పిటిసి మల్లేశం, పార్టీ అధ్యక్షులు బెండ మధు, పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, సంతోష్ రెడ్డి, స్వామి, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తొగుట

అనారోగ్యంతో బాధప డుతూ మంగలి నర్సయ్య మృతి చెందడం బాధాకరమని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు అన్నారు. ఆదివారం మృతదేహానికి నివ్వాలర్పించి, కుటంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబ సభ్యులకు రూ.4 వేల ఆర్థిక సహాయం అందించారు. కత్తుల రమేష్, పంది నర్సింలు, బొగ్గుల నర్సింలు, బిమరి స్వామి, కల్లేపు భాస్కర్ ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-జగదేవపూర్

సర్పంచ్ కొరవి కృష్ణస్వామి, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షు లు పిట్టల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర ఎఫ్ డీ సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఎంపీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, అత్మ కమిటీ డైరెక్టర్ ఐలయ్య, కోఆప్షన్ కృష్ణగౌడ్, రతన్, పరమేశ్వర్ ఉన్నారు.

తోటపల్లిలో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మండలంలోని తోటపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను గెలిపించుకుంటామని నాయకులు అన్నారు. హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం గ్రామ శాఖ అధ్యక్షుడు పోగుల సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. సర్పంచ్ పోలవేణిలత సంపత్, ఎల్లయ్య, కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో, మండలంలోని పలు గ్రామాల్లో ధర్మ సమాజ్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వెంకట ప్రసన్నకు మద్దతుగా ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. టార్చ్‌లైట్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

కేసీఆర్‌కు ఓటు వేసి గెలుపిస్తాం

నవతెలంగాణ-తొగుట

నిర్వాసితులకు అన్ని విధాలుగా సహకారం అందించిన సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి గెలుపిస్తామని రజక సంఘం సభ్యులు తీర్మానం చేశారు. ఆదివారం మల్లన్నసాగర్ ముంపు గ్రామం ఆర్అండ్ఆర్ కాలనీ లక్ష్మాపూర్ సర్పంచ్ కొల్చల్మే స్వామి ఆధ్వర్యం లో రజక సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. మరోసారి కెసిఆర్‌కు ఓటు వేద్దామని సభ్యులం తా ఏకగ్రీవ తీర్మానం చేశారు.అ నంతరం సర్పంచ్ మాట్లాడుతూ నిర్వాసితులందరికి పూర్తి సహకా రం అందించామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతకింది స్వామి, వార్డు సభ్యులు జూకంటి రాములు,సందనమైన కనకరాజు,గ్రామ టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

నవతెలంగాణ-చేర్యాల

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అంగడి బజారు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదం పొందిందన్నారు. కులాలు, మతాలు, జాతులు, సంస్కృతులు, ఎన్ని ఉన్నా జాతీయత అనే భావం మన అందరిని ఒకటిగా చేస్తుందని తెలిపారు. గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నిండు మనసుతో స్మరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుట్టి ఆగమల్లు, రిటైర్డ్ టీచర్ గుస్క రామదాసు, రిటైర్డ్



బ్యాంక్ మేనేజర్ పుట్ట ఐలయ్య, రిటైర్డ్ ఎమ్మార్వో శ్రీరాం మల్లేశం టీచర్ కాటం శ్రీనివాస్, మాల మహానాడు మండల నాయకులు గుస్క, గోవర్ధన్, శ్రీరాం మల్లేశం, కల్లాటి మహాదేవులు పాల్గొన్నారు.

తెలంగాణ దళితులు చైతన్యవంతులు

- డిసెంబర్ 4న చలో ఢిల్లీ
- ఐడిజే ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న మల్లేపల్లి లక్ష్మయ్య

నవతెలంగాణ-సిద్ధిపేట రూరల్

తెలంగాణలో దళితులు చైతన్యవంతులని ఐడిజేఎస్ వ్యవస్థాపకులు మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన డిడబ్ల్యూజేఎస్ (ఐడిజెఎస్) కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యా ద్వారానే రాజ్యాధికారం సాధించవచ్చని, దీనికోసం దళితులు చైతన్యవంతమై ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించాలన్నారు. గ్రామాలలో ఉన్న వెనుకబాటుతనాన్ని పోగొట్టడానికి విద్యావంతులై ఉండాలన్నారు. అంబేద్కర్ ఏమి కోరుకున్నాడో అది చట్టబద్ధం కావాలని, అదే ఇప్పుడు అమలవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక



మార్పులు చోటుచేసుకున్నాయని, దీంట్లో భాగంగానే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలను వెయ్యికి పైగా ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా అవార్డులు పొందుతున్నాయన్నారు. డిసెంబర్ 4వ తేదీన ఢిల్లీలో జరగబోయే నేషనల్ దళిత్ సమ్మిట్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా డిడబ్ల్యూజేఎస్ అధ్యక్షులు జంగం రాజలింగం, ప్రధాన కార్యదర్శి మంద జనార్ధన్, కోశాధికారి దాసరి చంద్రం, సభ్యులు ఎల్లం అడ్వకేట్ పత్రి ప్రకాష్, కనకయ్య, సిద్ధిపేట డివిజన్ కోశాధికారి ఎర్ర నరసింహ, మద్దూరి రాజు, ఉపాధ్యాయుడు ఆశ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ మద్దతుతో లబ్ది పొందాం

నవతెలంగాణ-తొగుట

సర్పంచ్ మద్దతుతో గ్రామానికి అన్నివిధాలా సహకారం చేకూరిందని వీర శైవ లింగాయత్ సంఘం సభ్యులు అన్నా రు. ఆదివారం లక్ష్మాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ సర్పంచ్ కొల్చల్మే స్వామి ఆధ్వర్యంలో వీర శైవ లింగాయత్ సంఘం సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్ ఓటు వేసి గెలుపిస్తామని వారు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. నిర్వాసిత గ్రామమైన తమకు సర్పంచ్ సహారంతో మాకు అన్నివిధాలా లబ్ది చేకూరిందన్నారు. మేమంతా సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి భారీ



మెజారిటీ తో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతకింది స్వామి, వార్డు సభ్యులు జూకంటి రాములు, తందనమైన కనకయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో బిఅర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎంపిటిసి కవితా శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు దోశలు వేస్తూ ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజ కవర్గంలో కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించాల్సిన బాధ్యత గజ్వేల్ నియోజకవర్గం ఓటర్లపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పోతుందని తెలిపారు. ఉపసర్పంచ్ మల్లేశం, స్థానిక వార్డ్ సభ్యులు సత్యం, మహేష్, గణేష్, వెంకటేష్ బలనర్సయ్య, నాయకులు కనకయ్య పాల్గొన్నారు.

కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

నవతెలంగాణ-గజ్వేల్



ముఖ్యమంత్రి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తా మని సిద్దిపే ట జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువ నేత నేతి చిన్న సంతోష్ కుమార్ అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి ప్రాతినిధ్యం ఇస్తున్న 18 వార్డులో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అరుణ భూపాల్ రెడ్డి, పార్టీ నాయకులు రజియా బేగం, ఫర్జీనా బేగం, మహిళా విభాగం నాయకురాలు నిమ్మ లీలావతి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నీళ్ల కష్టాలు తొలగించిన ఘనుడు కేసీఆర్

నవతెలంగాణ-వర్గల్

గులాబీ బాస్ కేసీఆర్ అదేశాలమేరకు ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి వర్గల్ మండలవ్యాప్తంగా ఆదివారం పలు గ్రామాల్లో రోడ్డుషోలు నిర్వహిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రజల కష్టాలను తీర్చిన ఘనత కేసీఆర్‌ది అని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేసీఆర్ మళ్లీ సీఎం అయితే పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తిచేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి మళ్ళీ కేసీఆర్‌నే



ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరినట్లు గ్రామ సర్పంచ్ గంధమాల స్వరూప రాజెల్లయ్య తెలిపారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సుద్దాల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, బ్యాదం ‌బోయిన రవిలు మాజీ ఎంపీపీ జాపశ్రీకాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మైసంపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్వీ గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి రాజు, రజనీకాంత్, పిల్లి రమేష్ పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయాలి

నవతెలంగాణ-సిద్ధిపేట

ఈ నెల 30న జరిగే ఎన్నికలలో ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని, నియోజకవర్గంలోని ప్రతి వర్గానికి తాను ఆదుకోవడానికి పథకాలను రూపకల్పన చేసినట్లు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చక్రధర్‌గౌడ్ తెలిపారు. ఏనుగు గుర్తుకే ఓటేయాలంటూ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో, పట్టణంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధిపేటవాసులు రాజకీయ చైతన్యం కలవారని, బాగా అలోచించి వోట్ వేస్తారని తెలిపారు. అదే చైతన్యంతో ఈసారి ఏనుగు గుర్తుకే ఓటు వేసి, రైతు పక్షపాతిని అయిన నన్ను భారీ మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. గౌడబీమా తరహాలో అన్ని కులాలకు ఆరోగ్య బీమా కల్పిస్తానని హామీ ఇచ్చారు. దొరకు ఊడిగం చేసి చేసి మీరంతా అలసిపోయారని, యువత భవిష్యత్ గురించి ఆలోచించాలని కోరారు. కార్యక్ర మంలో బీఎస్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీరుడి స్వామి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి నీరుడిస్వామి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల దగ్గరికి వెళ్లి 9 సంవత్సరాల ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరించారు. ఇప్పటివరకు హామీలు హామీలుగానే ఉన్నాయన్నారు. తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇప్పటికైనా ఆలోచించి ఓటు వేయాలన్నారు.

నర్సయ్య కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-తొగుట

మండలంలోని వేంకట్రావుపేటకు చెంది న మంగలి నర్సయ్య మరణం చాలా బాధాక రమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధప డుతున్న నర్సయ్య మరణించడంతో ఆదివారం ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబీకులకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.పరామర్శించిన వారి లో రైతు బంధు అధ్యక్షుడు బండారు స్వామి గౌడ్, సీనియర్ నాయకులు పాత్కుల వెంక టేశం, పిట్ల వెంకటయ్య, ఒలపు నారాయణ, పాత్కుల బాలయ్య, జహంగీర్ ఉన్నారు.

రసమయికి మద్దతుగా ప్రచారం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని పేరుకబండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు దీటి బాలనర్స్ ఆధ్వర్యంలో ఆదివారం మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చింతకింది పర్శరాములు,వడ్లూర్ పర్శరాం,మాజీ ఎంపీటీసీ కర్రావుల మల్లేశం,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
9
సంగారెడ్డి
సోమవారం | 27-11-2023 | www.navatelangana.com

పటాన్‌చెరులో సీపీఐ(ఎం) అభ్యర్థి జె.మల్లిఖార్జున్ విజయం కోసం భారీ బైక్ ర్యాలీ, పాల్గొన్న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కరాములు

దృశ్యమాలిక


















